


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 26-08-2023 సంపుటి : 05 సంచిక : 02 పేజీలు : 8 వెల : రూ 3-00

# మోదీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా రాజకీయం.. తిప్పికొట్టిన భారత్



దిల్లీ: దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ , చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కొంతసేపు మాట్లాడుకున్నారు. వాస్తవానికి వీరిద్దరి మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశాలున్నట్లు వార్తలు వచ్చినా అది జరగలేదు. ఈ క్రమంలోనే చర్చల విషయంలో భారత్ నోరుపారేసుకుంది. దిల్లీ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సదస్సులో మోదీ-జిన్‌పింగ్ సంభాషించుకున్నట్లు ఆరోపించింది. అయితే, చైనా వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండి ంచింది. అసలేం జరిగిందం టే..మోదీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా విదేశాంగ శాఖ శుక్రవారం మాట్లాడుతూ.. "భారత్ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సమావేశాల సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్.. మోదీతో ద్వైపాక్షిక అంశాలపై మాట్లాడారు" అని తెలిపారు. కాగా.. చైనా ఆరోపణలపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. "భారత్‌తో ద్వైపాక్షిక సమావేశం కోసం చైనానే కోరింది. ఆ అభ్యర్థన పెండింగ్‌లో ఉంది. అయితే బ్రిక్స్ దేశాల బ్రిక్స్ సదస్సు వేదిక వద్దకు వెళ్లేటప్పు డూ మోదీ, జిన్‌పింగ్ మాట్లాడు కున్నారు. మీడియా సమావేశం పూర్తయిన తర్వాత కూడా వీరిద్దరూ కొంతసేపు క్లుప్తంగా సంభాషించుకు న్నారు. సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పుదామని, తూర్పు లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంట ఉన్న సమస్యలను పరిష్కరించు కుందా మని, అప్పుడే రెండు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొంటా యని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గత ఏడాది నవంబరులో జీ-20 సదస్సు తర్వాత వారిద్దరు మాట్లాడుకోవడం మళ్లీ ఇప్పుడే. ఇదిలా ఉండగా.. గల్వాన్ లోయలో ఘర్షణలు, తూర్పు లద్దాఖ్‌లో ప్రతిష్టంభనతో ఇరు దేశాల సంబం ధాలుదెబ్బతి న్నాయి. ఈ క్రమంలోనే సరిహద్దు వివాదాన్ని పరిష్కరిం చుకునేందుకు ఇటీవల రెండు దేశాల మధ్య 19వ సారి కార్ప్స్ కమాండ్ స్థాయి చర్చలు జరిగాయి.

## రుద్రవరం లో జిల్లా కలెక్టర్



నంద్యాలమా ప్రతినిధిఆగస్టు 25 విభారె న్యూస్ :-రుద్రవరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ సచివాలయం ను. ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం లో పలు రికార్డులను పరిశీలించారు

# వెనకుబడిన గిరిజనుల అభివృద్ధికి కృషి


**నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాల అమలు**
**దోపిడీ నుంచి గిరిజనులను రక్షించే ప్రయత్నం**
**గిరిజన వర్సిటీ కోసం కోసం 834 కోట్ల ఖర్చు**
**36.12 లక్షల గిరిజన కుటుంబాలకు రూ.11,548 కోట్లు పంపిణీ**
**విద్యావైద్యరంగాల్లో వారికి అనేక కార్యక్రమాలు అమలు**
**గిరిజన వర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం జగన్**





విజయనగరం,ఆగస్ట్25( తరాలుగా అభివృద్ధిలో వెనకుబడిన గిరిజనుల అభివృద్ధి కోసం నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు సిఎం జగన్ పేర్కొన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. దోపిడీ నుంచి గిరిజనులను రక్షించే ప్రయత్నం చేస్తున్నామని సిఎం అన్నారు. విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చి మూడో తరగతి నుంచే స్జబెక్ట్ టీచర్లను నియమిస్తున్నట్టు జగన్ తెలిపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యాదీవెన, వసతి దీవెను, విదేశీ విద్యకు నిధులు భారీగా కేటాయిస్తూనే పూర్తి స్థాయి ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తున్నట్టు చేస్తున్నట్టు పేర్కొన్నారు. విజయనగరం జిల్లా చినమేడపల్లిలో గిరిజన యూనివర్సిటీకి కేంద్రమంత్రి ధర్మేందప్రధాన్‌తో కలిసి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. 2వేల కోట్ల రూపాయలతో ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. గత ప్రభుత్వం హయాంలోనే ఈ యూనివర్శిటీకి ఒకసారి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు రెండోసారి సీఎం జగన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ... రాయ్‌పూర్ నుంచి విశాఖ వరకు ఆరులైన్ల రోడ్డు ఏర్పాటవుతుందన్నారు. పేదలకు సొంత ఇళ్లు అందివ్వాలన్న ఆశయంతో కేంద్రం లక్షా 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. కేంద్రరాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా అభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. ఏపీ ప్రభుత్వం కూడా విద్యలో మార్పులు చేసిందని తెలిపారు. బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు ప్రస్తావించారు. అల్లూరి సీతారామరాజు నడిచిన పవిత్ర నేలపై గిరిజన యూనివర్శిటీ ఎందరో గిరిజనులకు భవిష్యత్ ఇస్తుందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ కోర్సులు ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేయ నున్నారు. దీనికి ఇవాళ శంకుస్థాపన జరిగింది. దీని కోసం 834 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నారు. విభజన హామీల్లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు ఒకటి. గత ప్రభుత్వం హయాంలోనే ఒకసారి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా గిరిజనులు తయారు కావాలనే ఉద్దేశంతో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసినట్టు సీఎం జగన్ పేర్కొన్నారు. గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ప్రధానమంత్రికి జగన్ కృతజ్ఞతలు చెప్పారు. కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, పాడేరులో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు జగన్. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రం ఏర్పాటవుతోందన్నారు. ఏజెన్సీలో ఉండే సచివాలయాల్లో వలంటీర్లంతా గిరిజనులేనన్నారు. గత ప్రభుత్వం విభజన హామీలో ఒకటైన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అంశాన్ని గాలికొదిలేస్తే, **(మిగతా 2లో )**


# సీఎం జగన్ ఇసుక దోపిడీ రూ.40వేల కోట్లు: చంద్రబాబు




అమరావతి: వైకాపా నేతలు ఎక్కడ చూసినా ఇసుక దోపిడీ చేస్తున్నారని.. సీఎం జగన్ ఏకంగా రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీకి పాల్పడినట్లు తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "ఇసుక తోడేసి విధ్వంసం చేస్తున్నారు. 2022 నుంచి పూర్తిగా వైకాపా నేతలకే ఇసుక దందా అప్పగించారు. ఇసుకలో వాటాల కోసం విచ్చలవిడిగా వ్యవహరించారు. నిబంధనలు ఉల్లంఘించారు.. వ్యవస్థలను నాశనం చేశారు. ఇసుక రీచ్‌లలో ఒక మీటర్ కంటే ఎక్కువ లోతు తవ్వకూడదు. నీరు ఉన్న చోట ఇసుకను తవ్వకూడదనే నిబంధన ఉంది. కృష్ణా నదిలోనూ రోడ్లు వేసి ఇసుకను తవ్వేశారు. అన్ని నిబంధనలు ఉల్లంఘించి కోట్ల టన్నుల ఇసుక దోపిడీ చేశారు" అని చంద్రబాబు విమర్శించారు."ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని ఎన్‌జీటీ తీర్పు ఇచ్చింది. ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అనధికారికంగా 500కుపైగా ఇసుక రీచ్‌లలో దోపిడీ చేశారు. ఇసుకను నల్లబజారులో అధిక రేటుకు అమ్ముకుంటున్నారు. ఇసుక మాఫియాకు, మోసాలకు ఎందరో బలయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమరాజ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమండ్రిలో ఎస్సీ యువకుడికి శిరోముండనం చేశారు. ఇసుక మాఫియాపై ప్రశ్నించే వారిని పలురకాలుగా వేధించారు. ఎన్జీటీకి వెళ్లిన వారి ఆస్తులపై దాడులు, తప్పుడు కేసులు పెట్టారు" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు

## హైకోర్టు తీర్పుతో సుప్రీంలో సిబైఐ సవాల్



న్యూఢిల్లీ/అమరావతి,అగస్టు25(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతపురం జిల్లాలోని ఓబులాపురం మైనింగ్ కంపెనీకి 2007లో అక్రమంగా గనులు కేటాయిం చారని శ్రీ లక్ష్మిపై సిబిఐ కేసులు నమోదు చేసింది. సిబిఐ కోర్టులో ఆమెకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును శ్రీలక్ష్మి ఆశ్రయించారు. ఆమె పిటీషన్ ను విచారించిన తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ గతేడాది నవంబర్ 8న ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ ఎ.ఎస్.బోపన్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి శ్రీలక్ష్మికి నోటీసులు జారీ చేసింది. ఆమె ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఓఎంసీ కేసులో ఏపీ ఐఏఎస్ అధికారిణి వై.శ్రీలక్ష్మిపై సీబీఐ నమోదు చేయడానికి కారణాల్లేవని హైకోర్టు వెల్లడించింది. అందువల్ల ఓఎంసీ కేసులో సీబీఐ నమోదు చేసిన ఈ అభియోగాల నుంచి శ్రీలక్ష్మిని తొలగిస్తున్నట్లు పేర్కొంది. ఇతర నిబంధనల కింద అభియోగాలను నమోదు చేస్తే విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. ఓఎంసీ కేసులో తనను డిశ్చార్జి చేయాలన్న పిటిషన్‌ను కొట్టేస్తూ అక్టోబరు 17న సీబీఐ ప్రధానకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను శ్రీలక్ష్మి హైకోర్టులో సవాలు చేశారు. ఓఎంసీకి క్యాప్టివ్ మైనింగ్ కింద లీజులు కేటాయించడానికి వీలుగా 20కి పైగా దరఖాస్తులను తిరస్కరించారని సీబీఐ ఆరోపించింది. పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు పొందాలని సీబీఐ తెలిపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007-2009 మధ్య కాలంలో శ్రీలక్ష్మి గనుల శాఖ కార్యదర్శిగా పని చేశారు. అదే సమయంలో కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి రూ.80 లక్షలు లంచం తీసుకుని అనుమతులు ఇచ్చారని శ్రీలక్ష్మిపై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో శ్రీలక్ష్మి ఆరో నిందితురాలిగా ఉన్నారు. అలా ఆమె 2011లో అరెస్ట్ అయ్యారు. ఈ మేరకు దర్యాప్తు చేసిన సీబీఐ 2012లో ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. దీనిపై దర్యాప్తు సమయంలో శ్రీలక్ష్మి ఏడాది పాటు చంచల్ గూడ జైలులో ఉన్నారు. ఆ అరెస్టు ఘటనతో ఉమ్మడి ఆంధప్రదేశ్ ప్రభుత్వం శ్రీలక్ష్మిని సస్పెండ్ చేసింది. ఏప్రిల్ 2, 2013న చంచల్‌గూడ మహిళా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆమెకు షరతులతో కూడిన బెయిల్ రావడంతో ఆమె విడుదల అయ్యారు. జైలు నుంచి బెయిల్‌పై విడుదలయిన తర్వాత సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఎత్తివేసింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అక్రమాస్తులపై సీబీఐ నమోదు చేసిన 11 కేసులకు గానూ రెండు కేసుల్లో శ్రీలక్ష్మి నిందితురాలిగా ఉన్నారు. దాల్మియా సిమెంట్స్‌లో 5వ నిందితురాలు. అవినీతి నిరోధక చట్టం కింద నమోదు చేసిన వివిధ సెక్షన్ల కింద విచారణను కొనసాగించ వచ్చంది. దీంతోపాటు పెన్నా సిమెంట్స్‌కు కర్నూలులో లీజు మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ అదనపు అభియోగపత్రం దాఖలు చేస్తూ 15వ నిందితురాలిగా పేర్కొంది

## జగన్ మాట తప్పి, మడమ తిప్పారని వీఆర్ఏల ఆగ్రహం

# చలో విజయవాడ ఉద్రిక్తం..




విజయవాడ: వీఆర్ఏలకు వేతనం పెంచాలని డిమాండ్‌తో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతకు దారి తీసింది. వీఆర్ఏల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఉదయం నుంచి ఎక్కడ వారిని అక్కడే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు, ప్రైవేటు ఫంక్షన్ హాళ్లకు తరలించారు. అయినా, పోలీసుల ఆంక్షలు ఛేదిస్తూ అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వీఆర్ఏలు విజయవాడ చేరుకున్నారు. తమకు కనీస వేతనం ఇవ్వాలని ఆందోళన చేస్తే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించడం దారుణమని వీఆర్ఏలు మండిపడ్డారు. వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతగా తెలంగాణతో సమానంగా వేతనాలు మంజూరు చేస్తామని చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చాక తమకు తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. 2019కి ముందు ఆందోళన చేస్తున్న తమ వద్దకు వచ్చి.. న్యాయం చేస్తానన్న జగన్ మాట తప్పి, మడమ తిప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని ఆందోళనకు దిగితే పరిష్కరించలేని ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిర్బంధిడం అన్యాయమని దుయ్యబట్టారు.

# సంపాదకీయం

శనివారం 26-08-2023

## ఆర్థిక దివాళా పథకాలు ఇంకెంతకాలం!

ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతేడాది కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇ.బ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుకున్నారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ది పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పింఇ అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇలాంటి విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదని గతేడాదిగా చూస్తున్నాం. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిది లోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలుకూడావద్దనిఅనలేరు.ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి.

## మానసిక ఉల్లాసాన్ని పెంచేవి క్రీడలు : రూరల్ సి.ఐ.మోహన్ రెడ్డి.






ఎమ్మిగనూరు ఆగష్టు 25 విభారె న్యూస్.పెద్దలకైన,పిల్లలకైన మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు చాల ముఖ్యమని ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడలపట్ల ఆసక్తినిపెంపొందించాలని రూరల్ సి.ఐ మోహన్ రెడ్డి పేర్కొన్నారు .స్థానిక వీవర్స్ కాలనీ గ్రౌండు లో ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈపోటీలు ప్రారంభానికి రూరల్ సి.ఐ మోహన్ రెడ్డి,యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం చాలా ఒత్తిడికి గురౌతున్నారు ఈ ఒత్తిడి నుండి ఉపాధ్యాయులు తమనుతాము బయటపడటానికి ఆటలు ఆడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ పరిస్థితి ఏర్పడటానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ప్రభుత్వ విధానాల వల్ల ఈరోజు ప్రభుత్వ విద్యారంగం కనుమరుగు అవుతుందని పేర్కొన్నారు. పేదపిల్లలకు చదువును దూరం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.మొదటి మ్యాచ్ ను కోసిగి మరియు పెద్దకడుబూర్ టీంల మధ్య జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి పెద్దకడుబూర్ టీం బ్యాటింగ్ ఎంచుకోని 10 ఓవర్లో 139పరుగులు చేసింది అనంతరం బ్యాటింగ్ కు దిగిన కోసిగి టీం 84పరుగులు మాత్రమే చేసింది.ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు దావీదు,దేవపాల్,నరసింంలు,మల్లారినాగరాజు కౌలన్న, యం.రాజు, వై.రామాంజనేయులు, రవికుమార్,విజయ్ కుమార్, నల్లారెడ్డి, ప్రసాద్,జి.బాబు,చంద్రపాల్, పాపయ్య,భాస్కర్ శాంతిరాజు ,శంకర్ నాయక్ వివిధ మండలాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు

## వెనకుబడిన గిరిజనుల అభివృద్ధికి కృషి

మెదటిపేజీ తరువాయి...

ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నం-రాయగడ జాతీయ రహదారికి సమీపంలో, విశాఖ-హౌరా రైల్వేలైన్ లోని విజయనగరం, గజపతి నగరం, బొబ్బిలి రైల్వేస్టేషన్లకు అందుబాటులో ఉండేలా, సమీపంలోనే భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు ఉండేలా యూనివర్సిటీకి భూకేటాయింపులు చేశారు. వర్సిటీకి అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా వంటి రోడ్డు కనెక్టివిటీని జగన్ ప్రభుత్వంసమకూర్చింది. రాష్ట్రంలో ఈ సెంట్రల్ యూనివర్సిటీ రెండోది. ఈ ప్రాజెక్టు గిరిపుత్రుల జిల్లాల్లో వారి జీవితాల్లో ఉన్నతవిద్యాకాంతులు నింపడానికి రాబోయే రోజుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని సిఎం జగన్ అన్నారు. గిరిజన మిత్రుడిగా, గిరిజన పక్షపాతిగా ఈ రోజు ఇక్కడ జరగబోతున్న కార్యక్రమం ద్వారా రాబోయో రోజుల్లో మన గిరిజనులు ప్రపంచంతో పోటీపడే గొప్ప అడుగుకు బీజం పడబోతుంది. గిరిపుత్రులది స్వచ్ఛమైన మనసు.మామూలుగా కూడా నా మనసులో ఎప్పుడూ ఉండేది. గిరిజనులు స్వచ్ఛమైన మనసు కలిగిన వాళ్లు. కల్మషం లేని మనుషులు ఎవరైనా ఉన్నారంటే అది గిరిజనులే. ప్రత్యేకించి వారి జీవితాలను మార్చే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఇప్పటికీ కూడా ఇంకా బాహ్యప్రపంచంతో అడుగులు వేసే కార్యక్రమంలో వాళ్లు ఇంకా వెనుకబడే ఉన్నారు. ఈనాలుగేళ్ల పరిపాలనలో మీ బిడ్డ ప్రభుత్వంలో... విద్య, వైద్యం, వ్యవసాయం పరంగాకానీ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, జెండర్ పరంగా మన ప్రభుత్వం గిరిజనులు గుండెల్లో పెట్టుకుని అడుగులు వేశామని జగన్ అన్నారు. మారుతున్న ప్రపంచంలో వారి జీవన ప్రమాణాలు పెంచడానికి కానీ, మిగితా ప్రపంచం దోపిడీ నుంచి గిరిజనులను రక్షించే విషయంలో కానీ అన్ని రకాలుగా అండగా నిలబడ్డాం. వారిని ప్రపంచంలో నిలబెట్టే విధంగా ఉన్నత విద్యను వారికి అందించాలి. ఈ రోజు అలాంటి సంకల్పంతోనే తరతరలాలుగా నిర్లక్షానికి గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరుల కోసం.. ప్రాథమిక విద్య దగ్గర నుంచి మొదలు ఉన్నత విద్య వరకు అన్ని దశల్లోనూ...వారు చదువుకునే మీడియం దగ్గర నుంచి వారికి అందే సదుపాయాల వరకు అన్నింటిలోనూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విప్లవాత్మక మార్పులతో అడుగులు ముందుకు వేశామన్నారు. విద్య, సాధికారత కోసం, ప్రపంచంతో పోటీ పడే పరిస్థితి రావాలని, ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని, వారు చదువుకొనే మీడియంలో మార్పులు తీసుకొచ్చాం. ఇవాళ గవర్నమెంట్ బడులు... ఇంగ్లీష్ మీడియం వైపు అడుగులు వేసే పరిస్థితి ఉందని మన రాష్ట్రంలో ఉందని గర్వంగా చెబుతున్నాను. సంపూర్ణ పోషణం ప్లస్, చిన్న పిల్లలకు గోరుముద్ద స్కీంతో వారు తీసుకునే ఆహారంలో కూడా మార్పులు తీసుకురాగలిగాం. చదువులను ప్రోత్సహిస్తూ కల్యాణమస్తు, షాదీ తోఫా అనే కార్యక్రమాలను తీసుకొచ్చామన్నారు. ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా జరగని విధంగా, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఉన్నత విద్యలో విద్యా దీవెన, వసతి దీవెన తెచ్చాం. విదేశీ విద్యాదీవెనలో భాగంగా ప్రపంచంలో ఉన్న టాప్ 50 కాలేజీలు, 21 ఫ్యాకల్టీలకు సంబంధించి.. 350 కాలేజీలలో సీటు సంపాదించుకుంటే చాలు రూ.1.25 కోట్ల వరకూ మన పిల్లలకు సపోర్టు చేస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే. ఈ గిరిజన ప్రాంతాన్నే తీసుకుంటే...ఈ ప్రాంతానికి మంచి చేస్తూ... 3 మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి. నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఉంది. గిరిజన ప్రాంతానికి గేట్‌వేగా మొట్టమొదట నర్సీపట్నం కనిపిస్తోంది. పాడేరులో మరో మెడికల్ కాలేజీ, పార్వతీపురంలో మూడో మెడికల్ కాలేజీ నిర్మాణం చేస్తున్నాం. కురుపాంలో ఒక ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణం జరుగుతోంది. వీటి ద్వారా ఈ ప్రాంతానికి ఎంత మంచి జరుగుతోందో ఆలోచన చేయమని కోరుతున్నాను. నాడు-నేడుతో మొదలు ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు మనం తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులతో గిరిజనుల విద్యా సాధికారతకు కనీవినీ ఎరుగని విధంగా ఈ నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి బాటలు పడుతున్నాయని అన్నారు. పదవుల్లో వారికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంతగా గిరిజనులను నా పక్కనే పెట్టుకున్నాను.

## దుమ్మురేపిన ప్రజ్ఞానంద

చెన్నై, ఆగస్టు 25 చెస్ ప్రపంచకప్ ఫైనల్‌లో గ్రాండ్‌మాస్టర్ రమేశ్ ప్రజ్ఞానందపై నార్వేకి చెందిన మాగ్నస్ కార్ల్సన్ విజయం సాధించాడు. గురువారం జరిగిన టై బ్రైకర్‌లో మొదటి గేమ్‌ని కార్ల్సన్ గెలుచుకోగా, రెండో మ్యాచ్ డ్రా అయింది. ఫలితంగా తమిళనాడుకు చెందిన గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానందపై వరల్డ్ నంబర్. 1 కార్ల్సన్ గెలిచి విజేతగా నిలిచాడు. అలాగే ప్రజ్ఞానంద చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌లో రన్నరప్‌గా మిగిలాడు. అంతకుముందు ఫైనల్‌లో భాగంగా జరిగిన తొలి గేమ్.. బుధవారం జరిగిన రెండో గేమ్ డ్రా కావడంతో వరల్డ్‌కప్ ఫైనల్ విజేత ఎవరో తేల్చేందుకు ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ టై బ్రేకర్ గేమ్‌లను నిర్వహించింది. చెస్ వరల్డ్‌కప్ ఫైనల్‌లో ఈ యువ గ్రాండ్‌మాస్టర్ ఓడినప్పటికీ విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఫైనల్ ఆడిన రెండో భారతీయుడిగా నిలిచాడు. ఇంతే కాదు, ఇప్పటివరకు చెస్ వరల్డ్ కప్ ఫైనల్ అడిన అత్యంత పిన్న వయస్కుడిగా కూడా ప్రజ్ఞానంద(18) రికార్డుల్లో నిలిచాడు. అలాగే వచ్చే ఏడాది జరిగే 'కేండిడేట్స్ టోర్నీ'కి అర్హత సాధించిన ప్రజ్ఞానంద.. ఈ ఘనత సాధించిన మూడో పిన్న వయస్కుడిగా కూడా నిలిచాడు. చెస్ ప్రపంచకప్ ఫైనల్‌లో ప్రజ్ఞానంద విజయం సాధించిన మాగ్నస్ కార్ల్సన్, అమెరికా చెస్ దిగ్గజం బాబీ షిషర్ పదహారేళ్ల వయసులోనే కేండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించారు. ప్రజ్ఞానంద తమిళనాడులోని చెన్నైలో జన్మించాడు. తండ్రి రమేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వ సహకార బ్యాంకులో ఉద్యోగం చేస్తుంటారు. పోలియో కారణంగా వైకల్యానికి గురైన రమేష్ బాబు తన అర్థిక ఇబ్బందుల నడుమనే ప్రజ్ఞానందకు చిన్నప్పటి నుంచి కూడా చెస్ ఆడేందుకు ప్రోత్సాహం అందించేవారు. ప్రజ్ఞానంద చెస్ టోర్నీలకు వెళున్నప్పుడు అతని వెంట తల్లి నాగలక్ష్మి, అక్క వైశాలి వెంట ఉండేవారు. ప్రజ్ఞానంద తన అక్క కంటే నాలుగేళ్లు చిన్నవాడని, వైశాలి నుంచే అతను చెస్ మెలకువలు నేర్చుకున్నాడని, ఆమెను ఓడించాలని చెస్ ఆడడం అలవరచుకున్నాడని రమేష్ బాబు 2018లో ప్రజ్ఞానంద గ్రాండ్‌మాస్టర్ అయిన సందర్భంగా తెలిపారు. ప్రజ్ఞానంద చెస్ ప్రస్థానం గురించి చూస్తే.. 10 ఏళ్ల వయసులోనే ఇంటర్నేషనల్ మాస్టర్‌గా అవతరించాడు. విశేషం ఏమిటంటే.. ఆ ఘనత సాధించిన అత్యంత పిన్నవయస్కుడు ప్రజ్ఞానందనే. ఈ క్రమంలోనే 12 ఏళ్లకు గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించి, ఆ ఘనత సాధించిన రెండో పిన్న వయస్కుడిగా రికార్డుల్లో నిలిచాడు. ప్రజ్ఞానంద కంటే ముందు ఉక్రెయిన్‌కి చెందిన సెర్గీ కర్జాకిన్ అత్యంత యువ గ్రాండ్‌మాస్టర్‌గా ఉన్నాడు.తాజాగా జరిగిన చెస్ ప్రపంచకప్ ఫైనల్‌లో మార్ల్సన్ గెలవడంతో రన్నరప్‌గా నిలిచిన ప్రజ్ఞానంద 2022లోనే ప్రస్తుత ప్రపంచ చాంపియన్‌ని ఓడించాడు. ఆన్‌లైన్ ఎయిర్‌థింగ్స్ మాస్టర్స్‌లో మాగ్నస్‌ని ఓడించిన ప్రజ్ఞానంద.. అతన్ని ఓడించిన మూడో భారతీయుడిగా కూడా నిలిచాడు.

## ఘనంగా వెండిగజనోత్సవంపై ప్రహ్లాదరాయులు



మంత్రాలయం, ఆగస్టు,25,(విభారే న్యూస్) : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఘనంగా వెండి గజోనోత్స వంపై ప్రహ్లాద రా యులు ఊరేగింపు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో మ ఠం అధికారులు నిత్య పూజలను జరిపించారు. ఈ సంద ర్భంగా తెల్లవారుజామునుంచే పూజలు నిర్వహించి బృందా వనానికి అభిషేకం అలంకరణ మంగళహారతి ఇచ్చి అనం తరం వెండి రథోత్సవంపై ప్రహ్లాద రాయలు ప్రకారంలో భక్తులు నడుమ ఊరేగించారు. భక్తులు స్వామివారి సేవలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, ఐపి నరసింహమూర్తి, వ్యాస రాజ్ ఆచార్, బిందు మాధవ్, శ్రీనిధి తదితర మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

### బసలదోడ్డి క్రిష్ణ తండ్రి కురువ నాగరాజు మృతి దేహనికి నివాళులు అర్పించిన యువనేత పాలకుర్తి దివాకర్ రెడ్డి





పెద్ద కడూరు ఆగష్టు25 : ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం బసలదోడ్డి గ్రామానికి చెందిన ఐ టిడిపి బసలదోడ్డి క్రిష్ణ తండ్రి కురువ నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత కర్నూలు జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి గారు మండల కన్వీనర్ బసలదోడ్డి ఈరన్న తో కలిసి మృతి దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం బసలదోడ్డి క్రిష్ణ కుటుంబ సభ్యులను పరామర్శంచి ధైర్యము చెప్పి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో బిసి సాధికార సభ్యులు కురువ మల్లికార్జున, ఆర్ టి యస్ ప్రోగ్రామ్ ఇన్ చార్జ్ దశరధిరాముడు, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, భూంపల్లి నీలకంత, లక్ష్మారి చిదానంద, దుద్ది నాగేష్,టి యన్ యస్ ఎఫ్ అధ్యక్షులు శంకర్ నాయక్ తదితరులు

## 27న అమిత్ షా టూర్



హైదరాబాద్, ఆగస్టు 25, ఆగస్టు 27వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొనబోతున్నారు. ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్న ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున బీజేపీ తన ప్రయత్నాలను వేగవంతం చేసింది.అయితే అమిత్ షా ర్యాలీకి లక్షలాది మంది ప్రజలు హాజరవుతారని బీజేపీ అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది చివర్లోనే రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండగా.. బీజేపీ పార్టీ ప్రచారానికి ఊపునిస్తుంది. అమిత్ షా జూన్‌లో ఇక్కడ ర్యాలీ నిర్వహించా ప్రసంగించాల్సి ఉండగా.. తుఫాను బిపార్జోయ్ కారణంగా వాయిదా పడింది. అయితే పరిస్థితులు చక్కబడిన తర్వాత మరోసారి తెలంగాణ పర్యటనకు ఆమిత్ షా వస్తారని.. ఖమ్మంలోనే బహిరంగసభ ఏర్పాటు చేస్తామని బండి సంజయ్ చెప్పారు. తెలంగాణ బీజేపీకి ఇటీవలి కాలంలో ఏదీ కలసి రావడం లేదన్న నిరాశ బీజేపీ క్యాడర్ లో వ్యక్తమవుతోంది. కానీ ఇదే సమయంలో అమిత్ షా ఫిక్స్ కావడంతో బీజేపీ శ్రేణులు తెగ సంబుర పడిపోతున్నారు.

## సీతారామ్ స్థానంలో సత్యవతి

శ్రీకాకుళం, ఆగస్టు 25,ఏపీలో ఎన్నికల కాక పెరిగింది. ముఖ్యంగా అధికార వైసీపీలో పార్టీ టికెట్ల లొల్లి ఆ పార్టీకి మొదటికే మోసం తెచ్చేదిగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న అధికార వైసీపీ.. దానిని అధిగమించడానికి పేరుగొప్ప ఎమ్మెల్యే పదవి తప్ప.. ఇంకే ప్రాధాన్యతా లభించక ఇంత కాలం లోలోపలే ఆవేదనతో మగ్గిపోయిన ఎమ్మెల్యేలపైనే వేటు వేయాలని భావిస్తున్నది. ఆ విషయంలో వైసీపీ ఎటువంటి తారతమ్యాలకూ చోటివ్వడం లేదు. మంత్రులు కూడా పార్టీ టికెట్ విషయంలో గ్యారంటీ లభించక ఏం జరుగుతుందో? ఏం జరిగితే ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మధనప డుతున్నారు. అలా వచ్చే ఎన్నికలలో పార్టీ టికెట్ దక్కదు అన్న వారి జాబితాలో దాదాపు మొదటి పేరుగా స్పీకర్ తమ్మినేని సీతారాం పేరు గట్టిగా వినిపిస్తోంది. శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలసలో మరో సారి వైసీపీ జెండా ఎగురవేయాలంటే.. ఆ స్థానంలో కొత్త ముఖాన్నీ పోటీలో నిలబెట్టడమొక్కటే మార్గమన్న నిశ్చితాభిప్రాయానికి పార్టీ అధినేత జగన్ వచ్చేశారని అంటున్నారు. అందుకోసం సమర్థులైన అభ్యర్థి కోసం గాలిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఈసారి సీటు దక్కడం దాదాపు అసాధ్యం అంటున్నారు. ఆయన పట్ల నియోజకవర్గ ప్రజలలోనే కాదు, వైసీపీ క్యాడర్ లో కూడా పూర్తి వ్యతిరేకత వ్యక్తమౌతోం దంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ముఖాన్ని బరిలోకి దించితే తప్ప ఆముదాలవలస నియోజకవర్గంలో కనీస పోటీ అయినా ఇచ్చే పరిస్థితి ఉ ండదని వైసీపీ శ్రేణులు బాహాటంగానే చెబుతున్నాయి.దీంతో ఆ స్థానంలో వైసీపీ జెండా మరోసారి ఎగరేయాలంటే అందుకు సమర్థుడైన, బలమైన అభ్యర్థిని రంగంలోకి దించడమొక్కటే మార్గమని జగన్ నిర్ణయానికి వచ్చేశారనని పార్టీ శ్రేణులు అంటున్నాయి. దీంతో ఆయన చూపు బోడేపల్లి వారసులపై పడిందని అంటున్నారు. జిల్లా రాజకీయాలను దశాబ్దాల పాటు శాసించిన దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకలను ప్రభుత్వం ఇటీవల అధికారికంగా నిర్వహించడం వెనుక ఆయన వారసులను పార్టీలోకి ఆహ్వానించి ఆముదాల వలస నుంచి పార్టీ అభ్యర్థిగా నిలబెట్టే వ్యూహం ఉ ందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బొడ్డేపల్లి రాజగోపాల్ కోడలు బొడ్డేపల్లి సత్యవతిని వైసీపీలో చేర్చుకునేందుకు జగన్ ప్రయత్నాలు ప్రారంభించారని చెబుతున్నారు. బోడేపల్లి వారసురాలిగా సత్యవతి 2004, 2009 ఎన్నికలలో ఆముదాల వలస నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. విభజన అనంతరం 2014, 2019 లలో అదే స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగి పరాజయం పాలయ్యారు. వరుసగా రెండు పరాజయాల తరువాత కూడా బోడేపల్లి సత్యవతి కాంగ్రెస్ ని వీడకుండా ఆ పార్టీకి ఆముదాలవలసలో పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆమె ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ బాధ్యతలను చూస్తున్నారు. 2024 ఎన్నికల్లో కూడా ఆమె ఆముదాలవలస నుంచి పోటీ చేస్తారని తెలుస్తోంది. అయితే ఆమెను కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి తీఎసుకుని రావడం ద్వారా 2024 ఎన్నికలలో లబ్ధి పొందాలని వైసీపీ అధినేత భావిస్తున్నా రు. అందులో భాగంగానే బోడేపల్లి రాజగోపాల్ శతజయంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిం చిందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే వైసీపీ బొడ్డేపల్లి సత్యవతితో సంప్రదిం పులు జరిపినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. బోడేపల్లి సత్యవతి వైసీపీ గూటికి చేరడం అంటూ జరిగితే.. తమ్మినేని తిరుగు బాటు చేయడం ఖాయమని అంటు న్నారు. ఎందుకంటే తమ్మినేని ఆముదాలవలస టికెట్ తన కుమారుడికి ఇవ్వాలని అధిష్ఠానాన్ని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు.

# దూకుడు పెంచిన బీజేపీ....

విజయవాడ, ఆగస్టు 25, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ దూకుడు పెంచింది.రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు ఆ పార్టీ నేతలు.పురంధేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే సర్కార్ పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు.రాష్ట్ర అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును తప్పుపడుతూ వస్తున్నారు.అక్కడితో ఆగలేదు సరికదా ఢిల్లీ వెళ్లి మరీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ను కలిసి ప్రభుత్వంపై ఫిర్యాదు చేసారు.ఎఫ్ ఆర్ బీఎం పరిమితులకు మించి భారీగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు పురంధేశ్వరి.నేరుగా తీసుకున్న అప్పులు కాకుండా కార్పొరేషన్ ల పేరుతో లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారనేది ప్రధాన ఆరోపణ.దీంతో పాటు కేంద్రం ఇస్తున్న నిధులను కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పేరు లేకుండా సంక్షేమం పేరుతో భారీగా అప్పులు చేయడం,నిధులు పక్కదారిపట్టడంపై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామంటున్నారు బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి.ఇప్పటికే చేస్తున్న ఆరోపణలకు తోడు మరింతగా స్వరం పెంచారు.వాలంటీర్ల ద్వారా హైదరాబాద్ కేంద్రంగా ఓట్ల తొలగింపు చేస్తున్నారంటూ ఏపీ సర్కార్ పై మండిపడుతున్నారు పురంధేశ్వరి.ఓట్ల తొలగింపు పై త్వరలో ఈసీకి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.అవకాశం దొరికినప్పుడల్లా ఏపీ సర్కార్ పై ఆరోపణలు,విమర్శలు చేస్తూ దూకుడుగా ముందుకెళ్తున్నారు బీజేపీ నేతలు.భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ కార్యవర్గంలో భారీగా మార్పులు చేసారు పురంధేశ్వరి.గతంలో సోము వీర్రాజు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కీలక పదవుల్లో ఉన్న వారిని చాలామందిని పక్కకు తప్పించడంతో పాటు కొంతమంది నేతలకు వేరే బాధ్యతలు అప్పగించారు.సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ పార్టీ బలోపేతానికి కష్టపడే నేతలను తన టీంలోకి తీసుకున్నారు.ఇప్పటికే ఆయా రాష్ట్ర స్థాయి నేతలు ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.ఓవైపు పురంధేశ్వరి తో పాటు జాతీయ స్థాయి నేతలు కూడా ఏపీ సర్కార్ ను తీవ్రంగా తప్పుపడుతున్నారు.ఓటర్ చేతన్ మహాభియాన్ కార్యక్రమంలో ఏపీ నేతలతో కలిసి వర్చువల్ గా పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కూడా సర్కార్ పై తీవ్ర ఆరోపణలు చేసారు. తాగుబోతులను తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్న ప్రభుత్వం ఒక్క ఆంధ్రప్రదేశ్ అంటూ విమర్శించారు బండి సంజయ్? అవినీతి,అప్పుల్లో కూరుకుపోయిన ఏపీ ప్రభుత్వం.. దొంగ ఓట్లతో మళ్లీ గెలిచేందుకు కుట్ర చేస్తుందంటూ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కేవలం కేంద్ర ఇస్తున్న నిధులతోనే జరుగుతుందని అంటున్నారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించాల్సిన సమయం ఆసన్నమైందంటూ బండి సంజయ్ ఏపీ నేతలకు పిలుపునిచ్చారు.ఏపీలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 10 వేల ఓట్లకుపైగా నకిలీ ఓట్లను నమోదు చేసే పనిలో నిమగ్నమయ్యారని.. కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఈ విషయంపై చాలా సీరియస్ గా ఉందన్నారు సంజయ్. మొత్తానికి ప్రధాన ప్రతిపక్షంతో సమానంగా ఏపీ ప్రభుత్వంపై విమర్శల దాడిని పెంచేసారు బీజేపీ నేతలు. రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్రకార్యవర్గంలో మార్పులు చేసుకుని తన సొంత టీంను ఏర్పాటుచేసుకున్న పురంధేశ్వరి రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.ఇప్పటికే కేంద్రం ఇస్తున్న స్థానిక సంస్థల నిధులను ఏపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందంటూ అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు?ఇదే అంశంపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి ఫిర్యాదు కూడా చేసారు.స్థానిక సంస్థల నిధులు పక్కదారి పట్టడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిపోతుందంటూ ఫిర్యాదు చేసారు.కేంద్రం ఇచ్చిన నిధులు సర్పంచ్ ల ఖాతాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్ ను కోరారు.ఇదే రకంగా ఓట్ల తొలగింపు అంశంపైనా పెద్ద ఎత్తున ఆందోళన చేసేలా ముందుకెళ్తున్నారు.ఇలా ఒక్కో ప్రజా సమస్యను తీసుకుని వాటిపై ఆందోళనలు నిర్వహించడం,సంబంధిత అధికారులు లేదా కేంద్రానికి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కార్యాచరణ రూపొందించే పనిలో పడ్డారు. మొత్తానికి ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో బలపడేందుకు బీజేపీ గట్టి ప్రయత్నాలే చేస్తోంది.

# జనసేన, బీజేపీ కలిసే పోటీ...

గుంటూరు, ఆగస్టు 25, మా రెండు పార్టీలు మిత్రపక్షాలే. ఆంధ్రప్రదేశ్ లో మేము కలిసే ఎన్నికలకు వెళ్తాం.. బీజేపీ నేతలు పదేపదే చెబుతున్న మాటలివి. జనసేనతో తమ పొత్తు కొనసాగుతుందని చెప్పుకొస్తున్నారు. భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పురంధేశ్వరి కూడా ఇదే విషయాన్ని చెప్పుకొస్తున్నారు. కానీ ఎక్కడా రెండు పార్టీల అధినేతలు కలిసింది లేదు. గతంలో సోము వీర్రాజు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జనసేనతో గ్యాప్ ఎక్కువగానే ఉండేది.ఎక్కడా రెండు పార్టీలు కలిసి ఉద్యమాలు చేసిన దాఖలాలు కూడా లేవు.ప్రస్తుతం ఇరు పార్టీల అధ్యక్షులు కలవకపోయినా కొన్ని విషయాల్లో మాత్రం క్యాడర్ తో కలిసి పనిచేయాలని నిర్ణయానికి వచ్చాయి. మొదటి నుంచీ మిత్రపక్షం ప్రస్తావన బీజేపీ నేతలే తీసుకొస్తున్నారు. అయితే ఇటీవల స్థానిక సంస్థల నిధులు మళ్లింపు,సర్పంచ్ ల సమస్యలపై ప్రభుత్వ తీరుపై రెండు పార్టీలు ఆందోళనలు నిర్వహించాయి. జిల్లా కేంద్రాల వద్ద జరిగిన ధర్నాల్లో బీజేపీ నాయకులతో కలిసి జనసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.సుమారు మూడేళ్లుగా కలిసి పోరాటాలు చేయని రెండు పార్టీలు మొదటిసారి ఒకే వేదికపై ఆందోళనకు దిగాయి. ఇకపై జనసేతో కలిసి ఉద్యమాలు చేయాలని విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో పార్టీ కేడర్ కు పిలుపునిచ్చారు పురంధేశ్వరి.భారతీయ జనతాపార్టీ–జనసేన కలిసి ఉద్యమాలు చేసేలా పురంధేశ్వరి కేడర్కు పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఎవరికి వారు సొంతంగా బలపడాల్సిన అవసరం ఉంది కాబట్టి అంశాల వారీగా కలిసి ఉద్యమాలు చేయాలని పురంధేశ్వరి సూచించారు.ఇప్పటికే కేంద్రప్రభుత్వం గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందంటూ బీజేపీ పదేపదే ఆరోపణలు చేస్తోంది.సర్పంచ్ ల సంఘం నేతలు పురంధేశ్వరి కలిసి తమగోడు విన్నవించుకున్నారు.అటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కూడా కలిసి సమస్యలు చెప్పుకొన్నారు సర్పంచ్ లు.దీంతో ఈ సమస్యపై రెండు పార్టీలు కలిసి ఆందోళనకు పిలుపునిచ్చాయి.ఇదే విధంగా భవిష్యత్తులో కూడా కొన్ని అంశాలపై పోరాటాలు చేయాలని పురంధేశ్వరి సూచించారు. ప్రజా సమస్యలతో పాటు తమ వద్దకు వచ్చే అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయిలో లేదా రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించేలా పురంధేశ్వరి కేడర్ ను సమాయత్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర కార్యవర్గంలో మార్పులు చేసిన పురంధేశ్వరి.. జిల్లాల కార్యవర్గాల్లో కూడా మార్పులు చేర్పులు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో మరింత దూకుడుగా ముందుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ?ప్రభుత్వంపై మరింత దూకుడుగా ఆందోళనలు చేసేలా రెండు పార్టీలు ముందుకెళ్తున్నాయి.జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో పాటు బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి కూడా కొన్ని కామన్ సమస్యలను ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు.రాష్ట్ర అప్పులు,కరెంట్ చార్జీల పెంపు,ఓట్ల తొలగింపు,వాలంటీర్ల వ్యవస్థ వంటి అంశాలను ఇరు పార్టీల అధినేతలు ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు.అవకాశం దొరికినప్పుడల్లా ఇలాంటి కీలక అంశాలపై ప్రభుత్వాన్ని ఎక్కువగా ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ద్వారా ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తుంటే?పురంధేశ్వరి కూడా తనదైన స్టైల్ లో ఆరోపణలు కొనసాగిస్తున్నారు.ఇక రెండు పార్టీలు కలిసి ఆందోళనలు చేయడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచవచ్చనే ఆలోచనలతోనే కలిసి వెళ్లాలని నిర్ణయించారట.రెండు పార్టీలు కలిసి చేసే ఉద్యమాలపై త్వరలో ఓ క్లారిటీ ఇవ్వనున్నట్లు సమాచారం.మొత్తానికి ఏపీ ప్రభుత్వం టార్గెట్ గా బీజేపీ,జనసేన ముందుకెళ్తుండటంతో రాజకీయంగా చర్చకు దారితీసింది.

# రేపల్లె పై సుమన్ మనసు.

గుంటూరు, ఆగస్టు 25, సినీ హీరో, సుమన్ కు రాజకీయాలపై ఆసక్తి ఏర్పడింది. అయితే ఆయన అధికార పార్టీ నుంచే రంగంలోకి దిగాలని భావిస్తున్నారు. కాబట్టి, గుంటూరు జిల్లాలోని రేపల్లె నుండి ఆయన అరగ్రేటం చేయాలని ఆశిస్తున్నారని పార్టీలో టాక్ నడుస్తోంది. దీంతో ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులకు కూడా టచ్ లోకి వెళ్లారంట.. అంతే కాదు వ్యక్తి గతంగా వారి ఇళ్ళకు వెళ్ళి, మరి తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నారంట. ఇక అదే సమయంలో గుంటూరు జిల్లాలోని కీలక నాయకులతో కూడా హీరో సుమన్ టచ్ లోకి వెళ్లారని అంటున్నారు. అయితే ఆయన రేపల్లె నియోజకవర్గం పేరు చెప్పటంతో అంతా సైలెంట్ అయిపోతున్నారని అంటున్నారు.రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీటు విషయం పై సుమన్ పార్టీలోని సీనియర్ నేతలను కలిసిన సమయంలో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారని చెబుతున్నారు. రాజకీయాల్లోకి రావటం అందులోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రావటం శుభపరిణామం అయినప్పటికి ఆదే నియోజకవర్గం కోసం ఆసక్తి చూపించటం అంటే కష్టమని నాయకులు అంటున్నారంట. రాజకీయాల్లోకి రండి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రండి కానీ, నియోజకవర్గాలు, పదవులు కోసం ముందే కర్ఫ్యూ వేసుకోవటం వంటి పరిస్థితులు ఉంటే కష్టమని కొందరు నేతలు ముఖం ముందే చెప్పేస్తున్నారట, మరి కొందరు కీలక నేతలు అయితే ముందు పార్టీలోకి రావాలి కదా మీరు. అంటున్నారని టాక్...రేపల్లె నియోజకవర్గంలో ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇంచార్జ్ గా మోపిదేవి వెంకట రమణ ఉన్నారు. ఆయనే గత ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసి తెలుగు దేశం అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే ఆ తరువాత ఆయనకు జగన్ ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. ఎమ్మెల్సీ రద్దు విషయంలో తెర మీదకు రావటంతో అంతటితో ఆగకుండా జగన్ ఏకంగా రాజ్య సభ సీట్ ను కూడా మోపిదేవికి కట్టబెట్టారు. దీంతో జగన్ కోటరిలో మోపిదేవికి ఎంతటి ప్రాధాన్యం ఉంటుందనేది ఎవ్వరికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా పోయింది. అయితే ఇప్పుడు అదే నియోజకవర్గం నుండి సినీ నటుడు సుమన్ రాజకీయ ఎంట్రీ కోరుకోవటంపై కూడా సందిగ్ధత ఏర్పడింది. మోపిదేవి లాంటి వ్యక్తిని కాదని ఎట్టి పరిస్థితుల్లోనూ మరొకరికి

నియోజకవర్గంలో ఛాన్స్ ఇచ్చే అవకాశం లేదని కొందరు నాయకులు, సుమన్ కు ముఖం మీదనే చెప్పేసినప్పటికి ఆయనకు రాజ్యసభ స్థానం కల్పించినందున తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని అడగటంలో తప్పేమి లేదని సుమన్ అంటున్నారట.దీని కోసం ఎన్నో సార్లు హీరో సుమన్ ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ కోసం ప్రయత్నించారని చెబుతున్నారు. ఆయన మనస్సు రేపల్లె పై ఉందన్న సమాచారం ముఖ్యమంత్రి జగన్ చెవిలో పడటంతో ఆయన కూడా కలిసేందుకు సుముఖత చూపించలేదని చెబుతున్నారు. రేపల్లె సీట్ ను ఆశిస్తున్న విషయం తెలిసి కూడా అటు సుమన్ కు అపాయింట్ మెంట్ ఇవ్వటం అంటే, మోపిదేవిని కూడా ఇబ్బందికి గురి చేసినట్లు అవుతుందనే అభిప్రాయంలో జగన్ ఉన్నారని అంటున్నారు. దీంతో సుమన్ కు కనీసం ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా ఛాన్స్ దక్కలేదని పార్టీలో ప్రచారం ఉంది.

## ప్రశ్నార్థకంగా 85 వేల ఎకరాల సాగు

కడప ఆగస్టు 25, రాయలసీమ ప్రాంతంలో భూములు నెర్రెలిచ్చి ఆకాశం వైపు ఆశగా చూస్తున్నాయి. నీరింకిన ప్రాజెక్టులను చూసి రైతు కళ్ల కన్నీటి ధారలవుతున్నాయి. దుక్కులు లేక జోడెద్ల దిగులుగా ప్రాజెక్టుల వైపు ముఖం పెడుతున్నాయి. మబ్బులు కమ్మిన ఆకాశం ఊరించి ఉసూరుమనిపిస్తుంటే.. అన్నదాతలకు నిట్టూర్పులే మిగులుతున్నాయి. ప్రతి ఏటా జూలై మాసానికే నీటి పరవళ్లు కాలువల్లో జలజలమంటే.. ఈ ఏడాది ఎండిన ఏరులు బోరుమంటున్నాయి. ఇంకెప్పుడు నీరిస్తారయ్యా అంటూ పాలకులను ప్రశ్నిస్తున్నాయి.కడప జిల్లాలో ప్రధాన సాగునీటి వనరు అయిన కడప–కర్నూలు కెనాల్ ఆయకట్టు రైతుల ఆశలు అడుగంటుతున్నాయి. ఆగస్టులోనూ కాలువకు నీరు చేరే పరిస్థితి కనిపించడం లేదు. గతంలో జూలై గానీ ఆగస్టు మొదటి వారంలో గానీ కేసీ నీరు విడుదలయ్యేవి. కానీ ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. దుక్కులు దున్నుకున్న రైతులు వర్షాల కోసం కళ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు. వర్షాలు కురిస్తేనే శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీరు చేరి కేసీ కెనాల్‌కు విడుదల చేస్తారు. అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో శ్రీశైలానికి నీరు చేరుతుందా ? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవకపోవడంతో శ్రీశైలం రిజర్వాయర్‌లో పూర్తి స్థాయి నీటి మట్టం చేరుకోలేకపోతోంది. మరో వైపు తెలంగాణ రాష్ట్రం విద్యుత్ ఉత్పాదన పేరుతో శ్రీశైలం రిజర్వాయర్ నీటిని వినియోగిస్తోంది. ప్రస్తుతం బావులు, చెరువుల కింద అరకొర వరి పంట సాగు చేశారు. దీనికి తోడు దుక్కులు దున్నకొని సాగు కోసం ఎదురు చూస్తున్నారు. చాలామంది రైతులు బోరు బావుల కింద నార్లు పోసుకున్నారు. నాట్లు ఆలస్యమైతే ఆ నారు కూడా ముదిరిపోయే అవకాశం ఉంది.కేసీ కెనాల్ పరిధిలోని కడప జిల్లాలో 92 వేల ఆయకట్టు ఉంది. దీని కింద దువ్వూరు, మైదుకూరు, చాపాడు, ప్రొద్దుటూరు రాజుపాళెం, ఖాజీపేట, చెన్నూరు, వల్లూరు, కడప, చింతకొమ్మదిన్నె మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో ప్రొద్దుటూరు, కడప, మైదుకూరు పట్టణాలు విస్తరించడంతో కేసీ కెనాల్ ఆయకట్టు కూడా ఇప్పుడు కమర్షియల్ ఏరియాగా మారింది. దీంతో కొన్ని భూములు కాలనీలు, నివాస యోగ్యాలుగా మారాయి. ఈ భూములు పోను నికరంగా ఇప్పుడు 85 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో వరి, ఉల్లి, పత్తి, జొన్న పంటలు సాగు చేస్తారు కేసీ కెనాల్‌కు నీటి విడుదలపై త్వరలో ప్రకటన చేస్తామని ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు...

## విజయవాడలో సీటుపై లోకేష్ క్లారిటీ



విజయవాడ, ఆగస్టు 25, యువగళం పాదయాత్రలోనే పార్టీ అంతర్గత వ్యవహారాలను నారా లోకేష్ చక్కబెడుతున్నారు. తను పాదయాత్ర చేస్తున్న నియోజకవర్గాల్లో అభ్యర్థులను కూడా ఫైనల్ చేస్తున్నారు. పార్టీ నేతల మధ్య విభేధాలుంటే పరిష్కరిస్తున్నారు. తాజాగా విజయవాడలో మాస్ లీడర్ అయిన వంగవీటి రాధాకృష్ణ పోటీ చేసే స్థానాన్ని ఖరారు చేయడంపై నారా లోకేష్ దృష్టి సారించారు. ఈ అంశంపై పాదయాత్ర విరామ సమయంలో లోకేశ్ కసరత్తు చేశారు. వంగవీటి రాధాతో ఈ అంశంపై దాదాపుగా అరగంట సేపు చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. యువగళం పాదయాత్ర విజయవాడకు వచ్చినప్పటి నుండి రాధా కూడా పాదయాత్రలో పాల్గొంటున్నారు. వంగవటి రాధా లాంటి నేతను ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయించాలని..కానీ ఏ స్థానం నుంచి అన్నది మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. వంగవీటి రాధా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోనే రాజకీయాలు చేస్తూంటారు. కానీ అక్కడ టీడీపీ తరపున బొండా ఉమ అభ్యర్థిగా ఉన్నారు. ఇతర రెండు నియోజకవర్గాల్లోనూ బలమైన అభ్యర్థులు ఉన్నారు. వంగవీటి రాధాను మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలన్న ఆలోచనలో టీడీపీ ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ వంగవీటి ఆలోచనలపై మాత్రం స్పష్టత లేదు. ఆయనకు విజయవాడ నగరం దాటి వెళ్లే ఆలోచన లేదని అనుచరులు చెబుతున్నారు. కానీ వంగవీటి రంగా వారసుడిగా ఆయన కృష్ణా జిల్లాలో ఎక్కడ పోటీ చేసిన విజయం సాధిస్తారని ఆయన అనుచరులు నమ్మకంతో ఉన్నారు.ఎన్నికలు దగ్గరపడుతూండటంతో ఈ అంశంపై పూర్తి స్థాయిలో టీడీపీ, వంగవీటి రాధా కసరత్తు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. వంగవీటి అభిప్రాయం ప్రకారమే.. సీటు కేటాయించాడనికి టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఈ విషయంలో.. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరిస్తామని చెబుతున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు వంగవీటి రాధాకృష్ణ పెళ్లి వచ్చే నెలలో జరగనుంది. చాలో లో ప్రొఫైల్‌లో అత్యంత సన్నిహితుల మధ్య ఈ వివాహ కార్యక్రమం జరగనుంది. ఈ వివాహానికి లోకేష్ ను వంగవీటి రాధాకృష్ణ ఆహ్వానించారని చెబుతున్నారు. వంగవీటి రాధా కృష్ణా 2004 విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో మల్లాది విష్ణు చేతిలో అతి తక్కువ తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత వైసీపీలో చేరారు రాధా. 2014 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి రాధా పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల సమయంలో వంగవీటి రాధా టీడీపీ కండువా కప్పుకున్నారు. ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఈ సారి పోటీ చేయాలని పట్టుదలతో ఉన్నారు

## డివైడర్ ను ఢీకొట్టిన బైకు

### ఒకరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు

అన్నమయ్య అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలో శుక్రవారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గాలివీడు మండలం, అరవీడుకు చెందిన రాజగోపాల్ రెడ్డి, స్నేహితుడు రమణ కలసి సొంత పని పైన మదనపల్లి కు బైకులో వస్తుండగా మార్గ మధ్యంలోని కురబలకోట మండలం, ముదివేడు సమీపాన వున్న కడప క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయి బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది.. రాజగోపాల్ రెడ్డి(50) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదంలో అతని వెంట వస్తున్న రమణ తీవ్రంగా గాయపడగా 108లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు...

## సెప్టెంబర్ 9 10 న రంగం రాష్ట్ర ప్రథమ మహాసభలు



కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 25 విభారే న్యూస్ . శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రథమ మహాసభల సందర్భంగా స్థానిక కర్నూలు కలెక్టర్ బంగ్లా నందు ×విశ్రాంత కలెక్టర్ బలరామయ్య× గారి చేతులమీదుగా రంగం రాష్ట్ర మహాసభల పోస్టరు విడుదల చేయడం జరిగినది. గత పది సంవత్సరాల నుండి ×రంగం ప్రజా సంస్కృతిక వేదిక× తెలుగు భాషా సంస్కృతులను కాపాడుకునేందుకు తెలుగు జాతీయ అవునత్యాన్ని నిలబెట్టేందుకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత కోసం పోరాడుతుంది. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి సామాజిక రుగ్మతలపై యువతను చైతన్యవంతం చేస్తూ రంగం అనేక కళారూపాలని పాటల్ని సృష్టించింది ఈ యొక్క రంగం ప్రజా సంస్కృతిక వేదిక రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి ఉమ్మడి 13 జిల్లాల నుండి ప్రతినిధులతో ప్రథమ మహాసభలు రాయలసీమ ముఖద్వారం కర్నూలు జిల్లాలో జరపాలని శుక్రవారం ఉదయం బలరామయ్య చేతుల మీదుగా పోస్టరు బ్రోచర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పతి ఓబులయ్య , రవీంద్ర విద్యా సంస్థల పుల్లయ్య డాక్టర్ అమరేంద్ర రెడ్డి రాజేంద్ర ప్రసాద్ మోజెస్ రంగం రాష్ట్ర అధ్యక్షులు ఏ కరుణాకర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల బీజేపీ నూతన కమిటీ ఎన్నిక



మంత్రాలయం, ఆగస్టు,25,( విభారే న్యూస్ ):మండలం బీజేపీ నూతన కమిటీని శుక్రవారం కమిటీ ప్రకటించింది. మంత్రాలయం మండల అధ్యక్షులుగారెండో సారి ఎకగ్రీవంగా తుమ్మల పల్లి.సత్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు,ఉపాధ్యక్షులుగా కే.పోస్టు ఈరన్న,చిక్కెంనరశింహులు,ఈడిగరాఘున్న, జనరల్ సెక్రటరీలుగా బి విశాలాక్షి, బి సుధాకర్ రెడ్డి, కే రాముడు, కే రామచంద్ర, సెక్రటరీలుగా కే మల్లయ్య, కే గోపాల్,కే భీమయ్య, బి మల్లికార్జున, రమేష్, రంగయ్య, సభ్యులుగా మరో 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదోనిడివిజన్బిజెపిఇన్చార్జి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ బి.పురుషోత్తం రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

## నందికొట్కూరు లో ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి బైక్ యాత్ర.

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 25 విభారె న్యూస్ :-అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ఒక ఉపాధ్యాయ అధ్యాపక పోస్టు కూడా భర్తీ చేయలేనంత దుర్భర స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎస్ ఎఫ్ ఐ నాయకులు విమర్శించారు . శుక్రవారం విద్యార్థి సంగ్రామ బైక్ యాత్ర నందికొట్కూరు పట్టణం చేరడంతో.నందికొట్కూరు ఎస్ఎఫ్ఐ నాయకులు కొత్త బస్టాండ్ నుంచి పటేల్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. నందికొట్కూరు పట్టణంలో జిల్లా అధ్యక్షుడు దక్క.కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో జిల్లా కార్యదర్శి నిరంజన్,అధ్యక్షులు కుమార్,జిల్లా కోశాధికారి ఓబులేసు, జిల్లా సహాయ కార్యదర్శి మధు కిరణ్, ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా అందించలేనంత దుర్భర పరిస్థితుల్లో అధికార పార్టీ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరి వర్ధన్ , శ్రీశైలం మండల అధ్యక్షుడు షేక్. వలి. నందికొట్కూరు మండల ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, రాము , చిన్నయ్య , అర్జున్ ,రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# విలేకరిపై దాడిచేసి అతనిపైనే అక్రమ కేసులా : బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 25 విభారె న్యూస్ :- విలేకరుల పై దాడి చేసి మళ్లీ అతని పైన అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. నంద్యాల ఎపి డబ్ల్యూ జే యూనియన్ నాయకులు రిలే దీక్షలకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు లేకుండా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దోపిడీ జరుగుతుందని , అది తప్పు అన్న ప్రతిపక్ష పార్టీలపై, మీడియాపై దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ ఆరాచక పాలనకు అంతం పలకాలనీ రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాజ్యాంగ విలువలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, మహానంది మండలంలో అటవీ భూములను వై సి పి నాయకులు ఆక్రమిస్తే అది తప్పు అని మహానంది మండలవార్త విలేకరి మధు వార్త రాస్తే ప్రభుత్వం భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిజాన్ని ప్రజల ముందుంచిన విలేకరి మధుపై ఎమ్మెల్యే, అధికారుల సమక్షంలో వై సి పి నాయకులు దాడి చేయడం, మళ్ళీ విలేకరిపైనే అక్రమ కేసు పెట్టడం జగన్ ప్రభుత్వ ఆరాచకాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం పాత్రికేయులు రిలే దీక్షలో పాల్గొన్నారు , రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్, ప్రింట్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, అధ్యక్షులు మధు, ఎల్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, పలువురు సీనియర్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## హమాలీకార్మికులకుసంక్షేమబోర్డును ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, పని భద్రత, పెన్షన్, భీమాసౌకర్యం,కనీసవేతనంఇవ్వాల ని కోరుతూ రైస్ మిల్ హమాలీ కార్మికులతో సంతకాల సేకరణ సిఐటియు.





కర్నూలు, ఆగష్టు 25 విభారె న్యూస్ :కర్నూలు న్యూ సిటీ హమాలీ కార్మికుల ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో మారుతి రైస్ మిల్, రంగ పుల్లారెడ్డి రైస్ మిల్ ట్రిబుల్ కే రైస్ మిల్, యునైటెడ్ రైస్ మిల్ హమాలి కార్మికుల చేత సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రైస్ మిల్ యూనియన్ నగర కోశాధికారి ఎస్ .ఉస్మాన్ భాష అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు,న్యూ సిటీ రైస్ మిల్లు హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు సి.హెచ్. సాయిబాబా గార్లు రైస్ మిల్ హమాలికార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ హమాలీ కార్మికులు పగలనకారాత్రనకా మూటలు మోస్తూ,చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ పిల్లలను చదివించుకుంటూ జీవనం చేస్తున్నారు.పనిప్రదేశంలోసరైన వతులులేక ఏదైనాప్రమాదం జరిగినా, గాయాల పాలైన, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలను పట్టించుకునే నాథుడే లేడు. రోజు మూటలు మోసి,మోకాళ్ళు,నడుము, మెడ దగ్గర ఎముకలు అరిగి 50 సంవత్సరాలు వయస్సు రాక ముందే మూటలు మోయలేక పని చేయలేక, అనారోగ్యాల బారినబడి వయస్సు మల్లకముందే ముసలి వాళ్ళవలె ఇంటిదగ్గరే ఉండి కుటుంబానికి భారంగా మారిన పరిస్థితి ఉన్నది. దేశంలో సృష్టించబడిన సంపదనంతటిని కూడా కార్మికులు తమ శ్రమ శక్తితో ఒక చోటు నుండి మరొక చోటికి వస్తువులను చేరవేస్తూ దేశ అభివృద్ధికి పాటుపడుతున్న హమాలీ కార్మికుల సమస్యలను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైస్సార్సీపీ ప్రభుత్వాలు కార్మికుల కష్టాలు, సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ గోడౌన్లను పనికిరాని గోడౌన్లుగా చేసి,ప్రైవేటు గోడౌన్లకు అవకాశంకల్పించి,ప్రభుత్వ గోడౌన్లలో పనిచేసే కార్మికులకు పని లేకుండా చేయాలని దుర్మార్గంగా ఆలోచిస్తోంది. కార్మికులకు రక్షణ కవచంగా ఉన్నటువంటి 44 లేబర్ కోడ్లను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా చేసి యజమానులకు అనుకూలంగా చట్టాలను చేశారు. అందుకనే ఈ ప్రభుత్వాలు కార్మిక అనుకూల ప్రభుత్వాలు కాదు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు, ఇవి కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు కనుక ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా హమాలీ కార్మికులు పోరాటానికి సిద్ధంకావాలి. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు హమాలీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పాటు చేసి హమాలీ కార్మికుల హక్కులకై ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధమయ్యింది. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి,ఈ ఎస్ ఐ.పి ఎఫ్, పెన్షన్, పని భద్రత, బీమా సౌకర్యం,కనీస వేతనం ఇవ్వాలని, 44 లేబర్ కోడ్స్ యధావిధిగా కొనసాగించాలని దశల వారి పోరాటాలకు హమాలీ కార్మికఫెడరేషన్ పిలుపునిచ్చింది. హమాలీ కార్మికులచేతసంతకాల సేకరించి ఏం ఎల్ ఏ లకు,ఎంపీ లకు, మంత్రులకు,హమాలీ కార్మికులడిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వాలని, ఈదశల వారిపోరాటంలో రైస్ మిల్లుహమాలీకా ర్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనివిజయవంతంచేయాలని,ఈ ప్రభుత్వం దిగివచ్చిహ మాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామనేంత వరకు మనపోరాటంకొనసాగుతుందనివారు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు హమాలీ కార్మికుల మేస్త్రీలు కే.శేఖర్ కే. సుంకన్న కే. హనుమంతు, ఎర్రమల, మద్దిలేటి మొదలగు వారు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు తగదు



అనంతపురం ప్రతినిధి ఆగస్టు 25 విభారే న్యూస్ కూడేరు ప్రజల సమస్యల కోసం పోరాటం చేయటానికి ముందు రోజే అరెస్టులు చేయడం తగదని ఏపి రైతుసంఘం నాయకులు మండిపడ్డారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు బి గోపాల్ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతూ -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, డి, జగదీష్ ఆధ్వర్యంలో గుంతకల్లు కూడేరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జగనన్న కాలనీల పేరు మీదుగా ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణం తక్షణమే అమలు పరచాలని న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గురువారం పోలీస్ వారు పర్మిషన్ ఇవ్వ ఇవ్వకుండా ఉండటం దారుణం అన్నారు అంతే కాకుండా 144 సెక్షన్ పెట్టారు అన్నారు కార్యక్రమానికి హాజరు కావడానికి వస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శిని జాఫర్ ను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఇది ఏమాత్రం తగదు అన్నారు శుక్రవారం వీరి అరెస్టులకు నిరసనగా కూడేరు లోనిఅంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు నాయకులు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జీవో నెంబర్ 1( వన్) తీసుకురావడం జరిగింది .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ గారు హైకోర్టులో పిల్ వేసిన తర్వాత జీవో నెంబర్ ఒకటిని హైకోర్టు రద్దు చేశారు. అయినప్పటికీ మందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు 144 సెక్షన్లు పెట్టడం చాలా అన్యాయం దారుణం. దీన్ని కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామంటామన్నారు. జగనన్న కాలనీలు నిర్మాణం చేస్తామంటా ఉన్నారు. కానీ ఎక్కడ కూడా కాలనీలు నిర్మాణం జరగలేదు. అర్హులైన పేదలు వందలు వేలమంది ఉంటున్నారు. 80% టిడ్కో ఇళ్లు పూర్తి అయినా అది కూడా పంపిణీ అరకొరగా జరుగుతున్నాయి. కావున అనంతపురం జిల్లాలో గుంతకల్లులో, అనంతపురంలో, కూడేరులో ఇతర అన్ని ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు అర్హులైనటువంటి వారికి ఇవ్వాలని జగనన్న కాలనీల పేరు మీదగా మీరు ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపెట్టాలని కమ్యూనిస్టు పార్టీగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ. మండల సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు. మల్ల రాయుడు. కాసిం. వెంకటేశులు. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానం లో వైభవంగా వరలక్ష్మి వృతం



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 25 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో తెలుగు పేట, లో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం లో శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వృతం వైభవంగా జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు . శ్రావణ మాసంలో రెండో శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని ఆలయం అర్చకులు ఉదయం శ్రీ మహాలక్ష్మీ దేవి అమ్మ వారి కి పంచామృత అభిషేకం మరియు స్నపన తిరుమంజనం కార్యక్రమం నిర్వహించి తదుపరి అమ్మ వారి ని వస్త్రాలు, పూలమాలలు తో అలంకరించి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. భక్తులచే సాముహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## వరలక్ష్మీవ్రతం సందర్భంగా శ్రీ సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు ఆగష్టు 25 విభారె న్యూస్.స్థానిక మెయిన్ బజార్ లో వెలసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో వరలక్ష్మీ వ్రతంను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రాతః కాలంలోనే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,అర్చన చేసి, వెండి కవచం, నగలు తో అలంకరించి, నిమ్మకాయల మాల, పూలమాల వేసి, ఆకు పూజ, మొగలి పువ్వులతో అమ్మవారిని అలంకరించి వివిధ రకాల విద్యుత్తు దీపాల తో దేవాలయాన్ని అలంకరించారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం ను సమర్పించుకుని ప్రసాద వితరణ ను గావించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి ని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పై పూజ అలంకరణ కార్యక్రమాలన్నీ ఆలయ పూజారులు నాగరాజు దంపతులు నిర్వహించారు

## మహిళకు పెద్దపీట వైసీపీతోనే సాధ్యం.

### - ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి.

ఎమ్మిగనూరు ఆగష్టు 25 విభారె న్యూస్.మహిళ ఆర్థిక అభివృద్ధికి బానుట నిలునస్తూ,ప్రతి సంక్షేమ పథకం స్త్రీలకు వేస్తున్నారని,మహిళా సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా, సున్న వడ్డీ, చేయుత, ఆరోగ్య పరిస్థితి దృష్టి చేయుత అందించారు. అమ్మ ఒడి ద్వారా పాఠశాలకు పిల్లలను పంపి విద్యాను అందించాలనే సంకల్పంతో నిరక్షరాస్యత నిర్మూలన దిశగా అడుగువేశారు.విద్యాదీవెన,వసతిదీవెన2516 మందికి 251.6 లక్షలు,వై.యస్.ఆర్ ఇబిసి నేస్తం 195 మంది ఉన్నారు. కాపు నేస్తం, వైయస్సార్. పెన్షన్ కానుక 9515 మందికి 2.68 లక్షలు, వాహన మిత్ర 292 మందికి 29.2 లక్షలు, వైయస్సార్ నేతన్న నేస్తం 333.12 లక్షలు ఇలాంటి పథకాల ద్వారా మొత్తం రూ. 6992.78 లక్షలు జగనన్న పథకము మహిళా లోకానికి ఉపాధి లభ్యం ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి , మెప్మా సభ్యులు భవని, రత్నమ్మ,పార్వతి, విజయలక్ష్మి, గౌరమ్మ, పుష్ప, సునీత జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190